
ఆంధ్రజ్యోతి

andhrajyothy.com గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 35.5। కనిష్ఠం 20.4



నిజామాబాద్

జిల్లా వార్తలు

5

శుక్రవారం 7 ఫిబ్రవరి 2025

ఉచిత కోచింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ అర్బన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఆర్ఆర్‌బీ, ఎస్సెస్సీ, బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ ఫౌండేషన్ కోర్సుకు ఉచిత కోచింగ్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి స్రవంతి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 9వ తేదీ వరకు టీజీబీసీ స్టడీసర్కిల్.సీజీజీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, పట్టణ అభ్యర్థులు రూ.2లక్షలు, గ్రామీణ ప్రాంత అభ్యర్థులు రూ.లక్షా 50వేలకు మించకుండా సంవత్సర ఆదాయం కలిగి ఉం డాలని అభ్యర్థుల ఇంటర్, డిగ్రీ మా ర్కుల ఆధారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక చేయడం జరుగు తుందన్నారు. ఈనెల 12 నుంచి 14 వరకు సర్టిఫికెట్ల పరిశీలన నిర్వహిస్తామని 75 శాతంకు పైగా అటెండెన్స్ ఉన్న అభ్యర్థులకు నెలకు రూ.1500 స్టయి ఫండ్ చెల్లిస్తామన్నారు. ఇతర వివరాలకు 08462- 241055, 8639002255 నెంబర్లను లేదా సుభాష్‌నగర్‌లోని బీసీ స్టడీ సర్కిల్‌లో సంప్రదించాలని ఆమె కోరారు.

సిర్నాపల్లి రైల్వేగేట్ మూసివేత

ఇందల్వాయి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సిర్నాపల్లి రైల్వేగేట్ మూడు రోజుల పాటు మూసివేయనున్నట్లు సీనియర్ సెక్షన్ ఇంజనీర్ రైల్వే అధికారి గురువారం తెలిపారు. రైల్వే గేటు మరమ్మతుల దృష్ట్యా ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు గేటు మూసివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

- పాఠశాలకు ఆలస్యంగా వచ్చినందుకు నలుగురికి నోటీసులు అందజేసిన డీఈవో

7

ముగ్గురి మృతి కేసులో..

వీడని మిస్టరీ?

కామారెడ్డి జిల్లాలో గత భిక్కనూర్ ఎస్సై సాయికుమార్, మహిళా కానిస్టేబుల్ శృతి, సొసైటీ కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్‌ల మృతి కేసు రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. అయితే నెలన్నర గడుస్తున్నా కేసు కొలిక్కికాలేదు. సరైన ఆధారాలు లేకపోవడంతో కేసు ముందుకు కదలడం లేదు. వీరు ఎలా మృతి చెందారనే దానిపై జిల్లా పోలీసుశాఖ సైతం ఎటూ తేల్చలేకపోతోంది.



- నెలన్నర గడుస్తున్నా కొలిక్కిరాని కామారెడ్డిలోని మూకుమ్మడి మృతి కేసు
- మరణాలపై కొనసాగుతున్న అదే ఉత్కంఠ
- నిందితులు, బాధితులు, సాక్షులు లేని కేసు
- ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టు ఉన్నతాధికారులకు నివేదిక
- రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎస్సై, మహిళా కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్ మృతి కేసు



• ఎస్సై సాయికుమార్ (ఫైల్)

• మహిళా కానిస్టేబుల్ శృతి (ఫైల్)

• కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ (ఫైల్)

కామారెడ్డి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎస్సై సాయికుమార్, మహిళా కానిస్టేబుల్ శృతి, సొసైటీ కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్‌ల మృతి కేసులో ఇంకా మిస్టరీ వీడలేదు. ఈ ముగ్గురు మృతిచెంది నెలన్నర అవుతున్నా కేసు మాత్రం కొలిక్కి రాలేదు. ఇంకా ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. వీరు ఎలా మృతిచెందారనే దానిపై జిల్లా పోలీసుశాఖ సైతం ఎటూ తేల్చలేకపోతోంది. సైబర్ ఫోరెన్సిక్ రిపోర్టును ఉన్నతాధికారులకు జిల్లా పోలీసుశాఖ నివేదించినట్లు తెలిసింది. అయితే ఈ ముగ్గురి మరణాలకు ఎవరు కారణం కాదని పోలీసుశాఖ ఓ నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఈ మూడు మరణాల కేసు కథ ఎటుతేల్చకుండానే పోలీసుశాఖ ఏదో ఒకచోట క్లోజ్ చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. దీంతో ముగ్గిరి మృతి కేసు కథ కంచికేనా? అనే చర్చ కొనసాగుతోంది. మృతుల కుటుంబాల్లో మాత్రం.. వీరికి ఎలాంటి ఇబ్బందులు లేనప్పటికీ ఎందుకు చనిపోయారనే దానిపైనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

కేసును ఛేదించేందుకు విశ్వప్రయత్నాలు

కామారెడ్డి జిల్లా అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్దచెరువులో గత డిసెంబరు 25 అర్ధరాత్రి ఇద్దరి మృతదేహాలు, మరుసటి రోజు మరో మృతదేహం తేలిన విషయం తెలిసిందే. ఈ ముగ్గురి మరణాల కేసు మిస్టరీ మాత్రం వీడడం లేదు. సరైన ఆధారాలు లేకపోవడంతో కేసు ముందుకు కదలడం లేదు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ కేసును ఛేదించేందుకు పోలీసులు విశ్వప్రయత్నాలు చేశారు. ఇందులో భాగంగా ముగ్గురి మొబైల్‌లను సైబర్ ఫోరెన్సిక్ పరీక్షల నిమిత్తం జిల్లా పోలీసుశాఖ హైదరాబాద్‌కు పంపించింది. అయితే పోలీసుల క్షేత్రస్థాయి విచారణలో మాత్రం వీరు చెరువులో మునిగిపోవడంతోనే మృతిచెందారని, ఈ ముగ్గురిలో ఎవరో ఒకరు మొదటి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించగా.. ఆ వ్యక్తిని కాపాడేందుకు మిగతా ఇద్దరు దూకి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అంచనాకు వస్తున్నారు.

అనేక సందేహాలు

ఈ ముగ్గురి మరణాలపై ఉన్న అనేక సందేహాలను పోలీసుశాఖ నివృత్తిచేయాల్సి ఉంది. ముగ్గురు చెరువు వద్దకు ఎందుకు వచ్చారనేది ఇప్పటికి మిస్టరీగానే మిగిలింది. మాట్లాడుకునేందుకు పలు ప్రాంతాలు ఉండగా అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువునే ఎందుకు ఎంపిక చేసుకున్నారనేది తెలాల్సి ఉంది. ఆత్మహత్య చేసుకుందామని మొదట నిర్ణయించుకున్న తర్వాతే వారు చెరువు వద్దకు వచ్చారా? అనేది నిర్ధారణ కావాల్సి ఉంది. ఎస్సై సాయికుమార్, కానిస్టేబుల్ శృతి, నిఖిల్‌ల మధ్య ఏ విధమైన సంబంధాలు ఉన్నాయనేది నిర్ధారణ జరిగితే విచారణలో పురోగతి లభించే అవకాశాలు ఉన్నాయి. వివాదాలు పరిష్కరించుకునేందుకు చెరువు వద్దకు ముగ్గురు వచ్చి ప్రమాదవశాత్తు ఒకరు చెరువులో పడిపోతే కాపాడే ప్రయత్నంలోనే మిగతా ఇద్దరు ప్రాణాలు కోల్పోయారా ? అనేది పోలీసులు భావిస్తున్నప్పటికీ దానిపై స్పష్టత లేదు.

మృతుల సెల్‌ఫోన్‌లే కీలకం

ముగ్గురి మరణాల కేసులో మృతుల సెల్‌ఫోన్‌లే కీలకంగా మారాయి. ఈ సెల్‌ఫోన్‌లు ఓపెన్ చేసేందుకు పోలీసుశాఖ సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపిన విషయం తెలిసిందే. అయితే ఆ ఫోన్‌లలో ల్యాబ్ రిపోర్టు ప్రకారం పోలీసులు కొంత సమాచారాన్ని సేకరించారు. ముగ్గురి మధ్య ఫోన్‌లలో జరిగిన చాటింగ్, కాల్‌డేటా వివరాలతో వారికి ఉన్న పరిచయాల, సంబంధాలపై నివేదికను రూపొందించి జిల్లా పోలీసుశాఖ ఉన్నతాధికారులకు పంపించినట్లు తెలిసింది. ఈ కేసులో ప్రత్యేక్ష సాక్షులు నిందితులు, బాధితులు ఎవరు లేకపోవడంతో సైబర్ ఫోరెన్సిక్ పరీక్షల నివేదికతో కేసులు కొలిక్కి తేనున్నారు. పోస్టుమార్టం నివేదికలు, ఫోరెన్సిక్ రిపోర్టు ప్రకారం ముగ్గురు నీటమునిగి చనిపోయినట్లు ప్రాథమికంగా పోలీసులు అంచనాకు వచ్చారు.



రైతు భరోసా నగదు జమ

- జిల్లాలో 87వేల 921 రైతుల ఖాతాల్లో రూ.42,57,35,974 జమ

నిజామాబాద్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో రైతు భరోసా మొదలైంది. ప్రభుత్వం ప్రకటించిన రీతిలోనే మొదటి విడతలో ఎకరంలోపు ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేశారు. ఈ సీజన్‌కు సంబంధించి ఎకరానికి రూ.6వేల చొప్పున ఈ డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎకరంలోపు ఉన్న 87వేల 921 మంది రైతుల ఖాతాల్లో రూ.42కోట్ల 57లక్షల 35వేల 974 రూపాయలను జమ చేశారు. కామారెడ్డి జిల్లా పరిధిలో లక్షా 9వేల 125 మంది రైతుల ఖాతాల్లో రూ.37కోట్ల 90లక్షల 42వేల 621 రూపాయలను వారి ఖాతాల్లో వేశారు. మిగతా రైతులకు పంట భూమి ప్రకారం వేయనున్నారు. ఎకరంలోపు రైతులకు భరోసా వేసిన ప్రభుత్వం రెండో విడతలో రెండు ఎకరాలలోపు ఉన్న రైతుల ఖాతాలో ఈ డబ్బులను జమ చేయనుంది. విడతల వారిగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని జిల్లా వ్యవసాయ అధికారులు తెలిపారు.



ఉమెన్స్ కళాశాల గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఇస్రో నమూనాలను పరిశీలిస్తున్న విద్యార్థులు

ఆకట్టుకున్న ఉపగ్రహాల నమూనా ప్రదర్శనలు

నిజామాబాద్ అర్బన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్‌లోగల ఉమెన్స్ కళాశాల గ్రౌండ్‌లో అబ్దుల్ కలామ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెన్స్, డీఆర్‌డీవో, ఎన్ఆర్ఎస్ఈ-ఇస్రో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాకెట్‌లు, గ్రహంతర ఉపగ్రహాల నమూనా ప్రదర్శన ఆకట్టుకుంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ ప్రదర్శనను గురువారం ఉమెన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమెన్స్ కళాశాల విద్యార్థులు రాకెట్‌లు, ఉపగ్రహాల ప్రదర్శనను, వాటి విశిష్టతను నగరంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు వివరించారు. సుమారు 1000 మంది విద్యార్థులు గురువారం ఈ ప్రదర్శనను తిలకించారు. ఇస్రో ద్వారా రూపొందించిన వివిధ ఉపగ్రహాలు, రాకెట్‌లు, చంద్రయాన్ నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు సైతం ఆసక్తిగా ఉపగ్రహాల నమూనాల వివరాలను తెలుసుకున్నారు. శుక్రవారం సైతం ఈ ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో, ఇస్రో అధికారులు, ఉమెన్స్ కళాశాల ప్రిన్సిపాల్ భారతిరెడ్డి, కిషన్‌రెడ్డి, అబ్బన్న, పద్మనాభరెడ్డి, మహేందర్‌రెడ్డి, రవి పబ్లిక్ స్కూల్ చైర్మన్ సరళామహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, చిత్రంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు

పట్టభద్రులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం బీజేపీతోనే సాధ్యం

- గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి
- బీజేపీ శాసనసభ పక్ష ఉపనేత, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

నిజామాబాద్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్రంలోని పట్టభద్రులు, టీచర్ల సమస్యల పరిష్కారం బీజేపీతోనే సాధ్యమవుతుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే, శాసనసభ పక్ష ఉపనేత పాయల్ శంకర్ అన్నారు. నగరంలో గురువారం జరిగిన బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల వర్క్‌షాప్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్‌కు తొత్తులుగా రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలు మారాయన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అని అన్నారు. గ్రాడ్యుయేట్‌తో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇద్దరు బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే వారి సమస్యలను మండలిలో వినిపిస్తామన్నారు. పట్టభద్రులతో పాటు ఉపాధ్యాయ ఎన్నికల్లో పట్ట భద్రులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో బీజేపీతోనే యువత భవిష్యత్తు ఉంటుందని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. విద్యావంతులు ఈ ఎన్నికల్లో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఈ గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. తెలంగాణలో విద్యావ్యవస్థ భ్రష్టు పట్టిందని బీజేపీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి అంజిరెడ్డి అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన ఏ హామీలను ప్రభుత్వం నెరవేర్చలేదని ఆయన అన్నారు. యువవికాసాన్ని పట్టించుకోలేదన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. తనను బలపర్చి గెలిపిస్తే మండలిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా నిరుద్యోగ సమస్యలను ప్రస్తావిస్తానని అన్నారు. నిరుద్యోగుల కోసం తనవంతు పాత్ర పోషించడంతో పాటు విద్యా, ఉపాధి రంగాల్లో తగిన అవకాశం వచ్చే విధంగా చూస్తానని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఇతర నేతలు పాల్గొన్నారు.



సాంగ్లీ మార్కెట్‌లో పసుపును పరిశీలిస్తున్న చైర్మన్

సాంగ్లీ మార్కెట్‌ను సందర్శించిన చైర్మన్

ఖిల్లా, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్రలోని సాంగ్లీ వ్యవసాయ మార్కెట్ యార్డును నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి పాలకవర్గం డైరెక్టర్లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి మార్కెట్‌లో పసుపు క్రయవిక్రయాలపై అక్కడి రైతులు, మార్కెట్ కమిటీ సిబ్బందితో చర్చించారు. పసుపు నాణ్యతను పరిశీలించారు. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో కల్పిస్తున్న వసతులను అక్కడి రైతుల వివరించారు. నాణ్యమైన పసుపును నిజామాబాద్ మార్కెట్‌కు తీసుకురావాలని గిట్టుబాటు ధర కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగిటి రాంచందర్, డైరెక్టర్ మల్లేష్‌లు ఉన్నారు.



అవగాహన పోస్టర్లను విడుదల చేస్తున్న జిల్లా న్యాయాధికారి, ఇన్‌చార్జి సీపీ తదితరులు



మాట్లాడుతున్న జిల్లా న్యాయాధికారి

పని చేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు నేరం

- మహిళలు శారీరకంగా, మానసికంగా క్షోభకు గురికావద్దు : జిల్లా న్యాయాధికారి సునీత కుంచాల

ఖిల్లా, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో భాగంగా పని చేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులకు గురిచేయడం నేరంగా పరిగణించాలని, శారీరకంగా, మానసికంగా క్షోభకు గురికావద్దని జిల్లా న్యాయాధికారి సునీత కుంచాల అన్నారు. నగరంలోని పోలీసు పరేడ్‌మైదానంలో గురువారం నిర్వహించిన మహిళలు పనిచేసే చోట జరుగుతున్న లైంగిక వేధింపులపై అవగాహన సదస్సు నిర్వహించారు. అందుకు సంబంధించి పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్త్రీలపై అత్యాచారానికి పాల్పడినా.. శారీరక సంబంధం పెట్టుకొమ్మని బలవంతం చేసినా.. అశ్లీలంగా ఎటువంటి సైగలు చేసినా అవి లైంగిక వేధింపుల కిందికి వస్తాయని పేర్కొన్నారు. ఏదైనా ప్రభుత్వ కార్యాలయం, ప్రభుత్వరంగసంస్థ, ప్రైవేటు సంస్థ, ప్రభుత్వ, ప్రైవేటు అనుబంధ సంస్థ, సొసైటీ, ట్రస్ట్, ఎన్జీవో సేవలందించే ఆసుపత్రిల్లో మహిళలపై లైంగికంగా వేధిస్తే వెంటనే స్థానిక పోలీసు స్టేషన్‌లో లేదా షీటీమ్, భరోసా కేంద్రాల్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా మహిళలు న్యాయ సలహాలు సూచనలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. సలహాల కోసం 15100నంబర్‌కు ఫోన్ చేసి సలహాలు సూచనలు తెలుసుకోవచ్చని తెలిపారు. ఇన్‌చార్జి పోలీసు కమిషనర్ సింధూశర్మ మాట్లాడుతూ.. వేధింపులపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి పి.పద్మావతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కుష్బూఉపాధ్యాయ, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ రసూల్‌బీ. కంప్లైంట్ అథారిటీ చైర్‌పర్సన్ నీరజరెడ్డి, అదనపు డీసీపీ(అడ్మిన్)జి.బస్వారెడ్డి, డీసీపీ (ఏఆర్) కె.రామచంద్రరావ్, నిజామాబాద్ ఏసీపీ ఎల్.రాజ వెంకటరెడ్డి, నిజామాబాద్ స్పెషల్‌బ్రాంచ్ ఏసీపీ శ్రీనివాసరావ్, పోలీసు మహిళా ఉద్యోగులు, అటవీశాఖ, రెవెన్యూ, జ్యుడీషియల్ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారుల ఏర్పాట్లు



- ప్రభుత్వం బీసీ కులగణన ప్రకటించడంతో ఎన్నికలకు కసరత్తు చేస్తున్న అధికారులు

నిజామాబాద్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన ప్రకటించడంతో స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించనుండటంతో ఓటరు జాబితా, పోల్ స్లిప్‌లు, బ్యాలెట్ బాక్సుల ఏర్పాట్లు, ఉద్యోగులకు శిక్షణ ఇచ్చే పనుల్లో నిమగ్నమవుతున్నారు. జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజన్ పరిధిలో మూడు విడతల్లో ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో ఉదయం పోలింగ్ నిర్వహించి మధ్యాహ్నం 3గంటల తర్వాత కౌంటింగ్ చేపట్టడంతో పాటు అదే రోజు ఫలితాలను ప్రకటించనున్నారు. గతంలో నిర్వహించిన పద్ధతుల్లోనే ఏర్పాట్లు చేస్తూ సిబ్బంది అందరికి ఈ శిక్షణను నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. బ్యాలెట్ బాక్సులను తెప్పించడంతో పాటు ఇతర ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు.

31 మండలాల్లో 307 ఎంపీటీసీ స్థానాలు

జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 31 మండలాల్లో 307 ఎంపీటీసీలు ఉన్నాయి. వీటితో పాటు 31 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలను నిర్వహించారు. గత ఎన్నికల్లో కొత్త మండలాలు లేకపోవడం అర్బన్ మండలాలను మినహాయించి 25 మండలాల పరిధిలోని 307 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలను నిర్వహించారు. ప్రభుత్వం బీసీ కులగణన చేయడంతో పాటు వివరాలను ప్రకటించడం వల్ల త్వరలోనే ఈ ఎన్నికలకు పచ్చ జెండా ఊపనుండటంతో జడ్పీ అధికారులు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నారు.

నేతల్లో పెరుగుతున్న జోష్

ప్రభుత్వం బీసీ రిజర్వేషన్‌ను ప్రకటించి ఎన్నికలకు సిద్ధమవుతుండటంతో గ్రామాల్లో జోష్ పెరుగుతోంది. పంచాయతీలతో పాటు మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు ఈ ఎన్నికలు నిర్వహించనుండటంతో పోటీకి సిద్ధమవుతున్న నేతలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మండల స్థాయిలో ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీ గుర్తులపై ఎంపీటీ సీలు, జడ్పీటీసీల ఎన్నికలు జరుగనుండటంతో ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆయా మండలాల పరిధిలో గత రిజర్వేషన్లను పరిశీలించిన నేతలు ఈ దఫా ఏఏ మండలం పరిధిలో ఏ రిజర్వేషన్ వస్తుందోనని అంచనాకు వస్తున్నారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు మొదట సిద్ధమైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి పెట్టారు. ఈ ఎన్నికల్లో ముఖ్యమైన స్థానాల్లో గెలిచేందుకు ఆయా పార్టీల నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. మొదట మండలాల వారీగా సమావేశాలను చేపడుతూ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచిస్తున్నారు. కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్యేలు, ఇతర నేతలు మండలాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు పూర్తిస్థాయిలో ఏర్పాట్లను చేయాలని కోరుతున్నారు. అదే రీతిలో బీజేపీ నేతలు ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టిపెట్టి ముందుకు పోతున్నారు. బీఆర్ఎస్ నేతలు గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీల పోటీపై నిర్ణయం తీసుకోకున్నా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పట్టును నిలుపుకునేందుకు సిద్ధమవుతున్నారు. గత ఎన్నికల్లాగానే పోటీ చేయడంతో పాటు ఎక్కువ సీట్లను గెలుచుకునేందుకు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మూడు పార్టీల నుంచి ఎక్కువ మంది నేతలు పోటీకి ప్రయత్నాలు చేస్తుండటంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం నెలకొంది.

లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు



మాట్లాడుతున్న డీడబ్ల్యు స్పెషల్‌ఆఫీసర్ రసూల్‌బీ

ముప్కాల్, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): లింగ నిర్దారణ పరీక్షలు నిర్వహించిన చేసుకునేలా ప్రొత్సహించిన కఠిన చర్యలు తీసుకుంటామని డీడబ్ల్యు స్పెషల్ ఆఫీసర్ రసూల్‌బీ అన్నారు. గురువారం బాల్కొండ ఎంపీడీవో కార్యాలయంలో బెటీ బచావో బెటీ పడావో కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో, మన జిల్లాలో స్త్రీ పురుషుల నిష్పత్తి ఎచ్చుతగ్గులు అవుతున్నాయని, ఆడ పిల్లలను రక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. మాగ పిల్లలతో సమానంగా ఆడ పిల్లలను చదివించాలని, బాల్య వివాహాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామనానరు. గృణ హత్యలు, జరగకూడదని, డీసీపీ ఎన్‌డీటీ చట్టాల గురించి బాలికలకు, మహిళలు, గర్భవతులకు వివరించారు. లింగ నిర్దరణ చేయడం గోరమని, రహస్యంగా ఎక్కడ చేయించుకోవద్దని, అలా చేస్తే చట్టరీత్య నేరామని కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, సీడీపీవో బార్గవి, ఎంపీవో గంగామోహన్, అంగన్‌వాడి, ఆశవర్కర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి జైలు

రుద్రూర్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి):డ్రంకెన్‌డ్రైవ్ కేసులో నిందితుడికి బోధన్ సెకండ్ క్లాస్ న్యాయాధికారి శేష తల్పసాయి రెండురోజులు జైలు శిక్ష విధించినట్లు రుద్రూర్ ఎస్సై సాయన్న తెలిపారు. రుద్రూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా, మండలంలోని రాణంపల్లి గ్రామానికి చెందిన దేవరాజు గట్టు శివయ్య మద్యంతాగివాహనం నడుపుతుండగా పట్టుబడ్డారు. నిందితుడిని గురువారం బోధన్ కోర్టులో హాజరుపరచగా న్యాయాధికారి జైలుశిక్ష విధించారని తీర్పునిచ్చారు. మద్యంతాగి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

ఆర్మూర్‌లో ఒకరికి జైలు శిక్ష

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మున్సిఫ్ కోర్టులో గురువారం సెకండ్ క్లాస్ న్యాయాధికారి గట్టు గంగాధర్ డ్రంకెన్‌డ్రైవ్ కేసులో ఒకరికి రెండు రోజుల జైలుశిక్ష విధించారు. నవీపేట మండలం చాటాపూర్ గ్రామానికి చెందిన ఇమామ్ ఖురేషి డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుపడడంతో ఆయనకు రెండురోజుల జైలు విధించినట్టు తీర్పు వెల్లడించారని ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు.

ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి శివారు రైల్వేస్టేషన్ వద్ద ఏడుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్టు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. తెలిసిన సమాచారం మేరకు గురువారం పేకాట స్థావరంపై దాడి చేసి ఏడుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 4570నగదుతో పాటు ఏడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు.

నగరంలో..

ఖిల్లా: రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.30వేల 500 నగదు, 7 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ నాగేంద్రచారి తెలిపారు. ఇంచార్జి సీపీ సింధూ శర్మ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, సీసీఎస్ సిబ్బంది రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీప్రియనగర్ కస్తూర్బా కాలనీలో పేకాట ఆడుతున్న సమాచారంపై ఓ ఇంట్లో దాడి చేయగా పేకాట ఆడుతున్నట్లు గుర్తించామన్నారు. వీరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదుకు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించినట్లు తెలిపారు.

ఎలుకల మందు తాగి ఒకరి మృతి

వర్ని,ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని వడ్డేపల్లి గ్రామంలో వల్లేపు చిన్న పోశెట్టి(23)గురువారం ఎలుకల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. మూడు సంవత్సరాల క్రితం మృతుడి భార్య వదిలి వెళ్ళగా ఒంటరి జీవితంతో జీవితంపై మనస్థాపం చెంది ఇంట్లో ఎలుకల మందు తాగినట్లు తెలిపారు, చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందినట్లు చెప్పారు.తల్లిసాయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

అనారోగ్యంతో నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ కార్మికుడి మృతి

బోధన్‌రూరల్,ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ కార్మికుడు సూరాజ్ ప్రసాద్ అనారోగ్యంతో గురువారం మృతి చెందినట్లు కార్మిక సంఘాల నాయకులు ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్, ట్రాక్టర్ డిపార్ట్‌మెంట్ శక్కర్ నగర్ యూనిట్ ఫ్యాక్టరీలో కార్మికుడిగా విదులు నిర్వహించే వాడన్నారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రుల చుట్టు తిరిగాడన్నారు. గత 9సంవత్సరాలుగా వేతనాలు రాక కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆసుపత్రిలో సరైన వైద్యం చేయించుకోలేకపోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇకనైనా ఫ్యాక్టరీని ప్రభుత్వం పునరుద్దరించి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు కుమార స్వామి, శంకర్ గౌడ్, ఉపేందర్, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

లాభాల బాటలో దూపల్లి సొసైటీ

రెంజల్,ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): మండలంలోని దూపల్లి ప్రాథమిక సహకార సంఘం లాభాల బాటలో పయనించడంతో ప్రజలు, సొసైటీ సభ్యులు చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామంలోని సొసైటీ పలు సొసైటీలకు ఆదర్శంగా నిలిచి లాభాల బాటలో నిలవడం అభినందనీయమన్నారు. గురువారం సొసైటీ మహాజన సభను చైర్మన్ భూమారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీని లాభాల బాటలోకి తీసుకురావడంలో డైరెక్టర్లు, సభ్యులు, గ్రామస్థుల సహకారం మరువలేనిదని ఐదు సంవత్సరాల పదవికాలంలో సొసైటీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి అభివృద్ధి బాటలో నడిపించేందుకు నిరంతరం శ్రమించడం జరిగిందన్నారు. ఈ కృషి సొసైటీ డైరెక్టర్లు, సభ్యులు, ప్రజలదేనని అన్నారు. దూపల్లి సొసైటీ అధిక లాభాలతో ముందుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జీవన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు నీరడి రవికుమార్, షైని రాజు, తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి సెల్‌ఫోన్ అందజేత

రెంజల్,ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): మండలంలోని దండిగుట్ట గ్రామానికి చెందిన వినోద్ గత కొన్ని రోజుల క్రితం తన సెల్‌ఫోన్ పోగొట్టుకోవడంతో పోలీసులను ఆశ్రయించిన వినోద్‌కు రెంజల్ పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్ ట్రెస్ చేసి గురువారం బాధితుడికి ఎస్ఐ సాయన్న సెల్‌ఫోన్ అందజేయడంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను తిరిగి అందించినందుకు ఎస్ఐ సాయన్న, కానిస్టేబుల్ గణేష్‌కు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

వీఆర్‌ఏ అక్రమ అరెస్టుకు నల్ల బ్యాడ్జీలతో నిరసన

నందిపేట, ఫిబ్రవరి 06 (ఆంధ్రజ్యోతి): మండల తహశీల్దార్ కార్యాలయం ఏదుట గురువారం నల్ల బ్యాడ్జీలతో వీఆర్‌ఏలు నిరసన తెలిపారు. వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డిని కలువడానికి వెళ్ళిన వీఆర్‌ఏలను అక్రమంగా అరెస్ట్ చేసి నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 14 నెలలు కావస్తున్న వీఆర్‌ఏ సమస్యలు పరిష్కరించడంలేదని విమర్శించారు.జీవో నెంబరు 81,85 అమలు చేయకపోవడంతో ఇప్పటి వరకు 300 మంది ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభు త్వం ఇప్పటికైనా స్పందించి వారసులకు ఉద్యోగ నియమక ప్రత్రాలు అంద జేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల జేఏసీ సభ్యులు పాల్గోన్నారు.

సమస్యల పరిష్కారానికి ధర్నా చేస్తే అరెస్టులా..?

భీమ్‌గల్: వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్‌కు వెళ్ళిన వారిని అరెస్టు చేయడం శోచనీయం అని వీఆర్‌ఏల సంఘ అధ్యక్షుడు కొండయ్య , ఉపాధ్యక్షుడు సాయిలు అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ షబ్బీర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎన్నో ఏళ్లుగా గ్రామాల్లో వెట్టిచాకిరి



నందిపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న వీఆర్‌ఏలు

చేస్తున్న తమను ప్రభుత్వం గుర్తించకపోవడం, గత ప్రభుత్వం ఇచ్చిన జీవో 81, 85లను వెంటనే అమలు చేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వీఆర్‌ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాలకు చెందిన వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

మిలటరీ సర్వీసెస్ సభ్యుల బృందం పర్యటన



డిప్యూటీ కమిషనర్‌తో సభ్యుల బృందం

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి):నగరంలో మిలటరీ సర్వీసెస్ సభ్యుల బృందం గురువారం పర్యటించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్‌తో కలిసి పర్యటించారు. అనంతరం నగర పాలక సంస్థలో డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్‌తో సమావేశంలో పాల్గొని నగర పాలక సంస్థ పరిధిలోని సమస్యలను వివిధ విభాగాల్లో పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో 30 మంది సభ్యుల బృందం పాల్గొంది. నగరంలోని టాయిలెట్స్, డంపింగ్ యార్డు, తదితర ప్రాంతాలను పరిశీలించి అక్కడ పనిచేస్తున్న అధికారులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల డిగ్రీ కళాశాలలో ఆరోగ్య శిబిరం



విద్యార్థినులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రిక తెలిపారు. మహిళల్లో వచ్చే వివిధ రకాల అనారోగ్య సమస్యలతో పాటు రుతు సంబంధ సమస్యలు, అధిక రక్తస్రవం వల్ల కలిగే అనార్ధలు, మహిళల్లో గర్భశాయ రొమ్ముక్యాన్సర్ సమస్యల గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు వసంతకుమారి, హన్మంత్‌రెడ్డి, ప్రణతి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ రజనీష్, రాస ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో

ముప్కాల్, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండలంలోని నాగంపేట్, రెంజర్ల గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో నరేష్ ఆనంద్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పనపై ఆరా తీశారు. ఓటర్లకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని పంచాయతీ సెక్రెటరీలను ఆదేశించారు.కార్యక్రమంలో ఎంపీవో గౌస్‌మోయినోద్దిన్, సెక్రెటరీలుపాల్గొన్నారు.

నులిపురుగు దినోత్సవంపై అవగాహన సదస్సు

డొంకేశ్వర్, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): నులిపురుగు నివారణపై అవసరమైన చర్యలు తీసుకోవాలని 19ఏళ్ళ లోపు పిల్లందరికి తప్పకుండా అల్బెండజోల్ మాత్రలు వేయాలని ఎంఈవో రామకృష్ణ ఆదేశించారు. గురువారం డొంకేశ్వర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రైమరీ, హైస్కూల్ ఉపాధ్యాయులకు ఈనెల 10నుంచి నులిపురుగు దినోత్సవం పురస్కరించుకొని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి విద్యాసాగర్, హెచ్‌వో సురేష్‌కుమార్, సూపర్‌వైజర్ అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి : నులి పురుగుల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అలీముద్దీన్ పేర్కొన్నారు. పోతంగల్ మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో నులి పురుగుల నివారణ పై గురువారం ఆరోగ్య సిబ్బందికి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏడాది వయస్సు నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు వేయాలని ఆయన సూచించారు. రెండేళ్లలోపు చిన్నారులకు మాత్రను పొడిచేసి నీటిలో వేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అల్బెండజోల్ మాత్రలు వేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్లు సావిత్రి, సూజాత, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

విజయ్ ఇంజనీరింగ్ కళాశాల డిప్లొమా విద్యార్థుల ప్రెషర్స్ పార్టీ

మాక్లూర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): విజయ్ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమా విద్యార్థులకు ఘనంగా ఫెర్వేల్ ప్రెషర్స్ పార్టీని ఘనంగా నిర్వహించారు. గురువారం ఘనంగా కళాశాలలో సీనియర్ విద్యార్థులకు విడ్కోలు పలుకుతూ నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నరేంధర్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో సాంకేతిక విద్య ప్రాముఖ్యత గురించి వివరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకొని నిరంతర అభ్యాసంతో విజయం సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ గణేష్, డివిజనల్ ఇంజనీర్ విక్రం, డాక్టర్ సీహెచ్.సురేష్, డాక్టర్ శ్రీకాంత్‌కుమార్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయ రుణాలను సకాలంలో చెల్లించాలి

ఆర్మూర్‌రూరల్, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నుంచి తీసుకున్న రుణాలను తిరిగి సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పాటునందించాలని ఆలూర్ పీఏసీఎస్‌చైర్మన్ తంబురి శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆలూర్ సొసైటీలో మహాజన సభ సమా వేశం నిర్వహించారు. సొసైటీకి చెందిన ఆదాయ వ్యయ వివరాలను కార్య దర్శి మల్లేష్, చదివి వినిపించారు. పలు అంశాలపై చర్చించి తీర్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ రాజేశ్వర్, డైరెక్టర్‌లు సాయిరెడ్డి, ప్రమోద్, నర్సారెడ్డి, రాజు, సొసైటీసిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను సన్మానించిన టీఎన్‌జీవో నాయకులు

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణను గురువారం టీఎన్‌జీవోఏ నాయకులు ఘనంగా సన్మానించారు. ఇటీవల బదిలీపై వచ్చి ఆర్మూర్ తహసీ ల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణను టీఎన్‌జీవో మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు కె.శశికాంత్‌రెడ్డి, నాయకులు ఎన్.విశాల్, విక్రం, బివికాస్ పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణపై అవగాహన సదస్సు

ఏర్గట్ల, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆధ్వర్యంలో డాక్టర్ రక్షిత రెడ్డి అన్ని గ్రామాల్లోని వైద్య సిబ్బంది, పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలకు నులిపురుగుల నివారణపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 10న జాతీయ నులిపురుగుల దినోత్సం రోజున ఒకటి నుండి పంతొమ్మిది సంవత్సరాల పిల్లలకు అల్‌బెండజోల్ మాత్రలు ఇచ్చి వారిలోని నులిపురుగుల నివారించడంపై శిక్షణ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఇట్టి కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిర, మోతిరాం, విజయ, పండరి, మోహన్, కల్పన, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

తడిపొడి చెత్తపై అవగాహన

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ రాంమందిర్‌లో గురువారం తడిచెత్త, పొడి చెత్తపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ రాజు ఆదేశాల మేరకు హానీకర చెత్త, సింగిల్ యుజ్ ప్లాస్టిక్ నివారణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టార్ గజానంద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు బీజేపీ నాయకుల వినతి

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బీజేపీ ఆధ్వర్యంలో వీధికుక్కల నివారణపై మున్సిపల్ కమిషనర్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఇటీవల వెంకటేశ్వరకాలనీ, యోగేశ్వర కాలనీ, సైదాబాద్ కాలనీలో చిన్నారులపై వీధికుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపర్చాయని అన్నారు. గత పాలనలో పాలకవర్గం అవినీతి చేస్తూ ప్రజల సొమ్మును ఏలా దండుకోవాలో ఆలోచించిందే తప్ప ప్రజల అవసరాలను పట్టించుకోలేదని అప్పటి అధికార పార్టీ నాయకులు ఇప్పటి అధికార పార్టీ నాయకులుగా ఉన్నారని, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని విమర్శించారు. ప్రత్యేక పాలనలోనైనా ప్రజా సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీమున్సిపల్ చైర్మన్ కంచెట్టి గంగాధర్, కిసాన్‌మోర్చ రాష్ట్ర నాయకుడు నూతుల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్, పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, బీజేపీ నాయకులు విజయానంద్, జాగిర్దార్ శీను, పాన్‌శీను, తిరుపతినాయక్, ఆరే రాజేశ్వర్, ప్రకాష్, ఖాందేశ్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్ రాజుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బేటీ బచావో, బేటీ పడావోపై విద్యార్థులకు అవగాహన

రెంజల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సౌజన్య ఆధ్వర్యంలో బేటి బచావో, బేటి పడావోపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో పిల్లలపై జరుగుతున్న ఘటనలను చూపించారు. ప్రతి ఆడపిల్లకు చదువు ఎంతో ముఖ్యమని, చదువు విలువ తెలిసినప్పుడే సమాజ తీరు తెలుస్తుందని, ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించేందుకు కృషి చేయాలన్నారు. విద్య వల్లనే సమాజంలో అధిక ప్రాధాన్యత లభిస్తుందని గుర్తు చేశారు. అంగన్‌వాడీల ద్వారా పిల్లలకు అందించే పౌష్టికాహారం, సమగ్ర అభివృద్ధి తీరును పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్, అంగన్‌వాడీ కార్యకర్తలు సుజాత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

రెంజల్,ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన లస్సింగారి గోదావరి అనే వివాహిత అదృశ్యమైనట్లు ఎస్ఐ సాయన్న తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన వివాహిత గోదావరి ఈ నెల 3న సాయంత్రం 4గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లడంతో ఆచూకీ కోసం చుట్టు పక్కల వారికి, బంధువుల ఆచూకీ తెలియకపోవడంతో గురువారం లస్సింగారి గోదావరి బావ గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాయన్న తెలిపారు.

ఆలయ పున:నిర్మాణ దాతలకు సన్మానం

నందిపేట, ఫిబ్రవరి 06 (ఆంధ్రజ్యోతి): మండలంలలోని చౌడమ్మ కొండూర్‌లో శ్రీ చాముండేశ్వరి మాత ఆలయ పున:నిర్మాణ దాతలను గురువారం గ్రామాభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. వారం రోజులుగా శత చండియాగం, కుంభాభిషేకం మహోత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా నందిపేట మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ మచ్చర్ల మల్లుబాయి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మచ్చర్ల నడ్పి సాయన్న దంపతులను, కుటుంబ సభ్యులను సన్మానించారు. అంతే కాకుండా ఆలయ ప్రతిమలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాత్రిక రాజు, చింరాజ్‌పల్లి సొసైటీ మాజీ వైస్ చైర్మెన్ బల్లనోల్ల రాజేశ్వర్, మంతెన పెద్ద చిన్నయ్య, దేవిదాస్ తదితరులు ఉన్నారు.

డీవైఎఫ్ఐ వర్ని మండల కన్వీనర్‌గా సురేష్ ఎన్నిక

వర్ని,ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) వర్ని మండల కన్వీనర్‌గా శ్రీనగర్ గ్రామానికి చెందిన దేవర సురేష్‌ను గురువారం ఎన్నుకున్నట్లు సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ తెలిపారు. డీవైఎఫ్ఐ యువజనులు ఎదుర్కొంటున్న ఉద్యోగ, ఉపాధి, విద్య, వైద్యం కోసం పోరాడుతుందని ఆయన అన్నారు. యువజనుల హక్కుల కోసం నిరంతరం యువజనులతో పోరాటాలు నిర్వహిస్తామని సురేష్ పేర్కొన్నారు.

ఎత్తొండలో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ వార్షికోత్సవం

కోటగిరి, ఫిబ్రవరి 06 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఎత్తొండ గ్రామంలో గురువారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ 11వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవం పురస్కరించుకొని ఆలయంలో కుంకుమార్చన, అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆలూర్ గౌడ సంఘం నూతన కార్యవర్గం



ఆలూర్‌లో నూతనంగా ఎన్నికైన మండల గౌడ సంఘం కార్యవర్గ సభ్యులు

ఆర్మూర్‌రూరల్, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. మండలగౌడ సంఘం అధ్యక్షుడిగా గుర్రం అర్జున్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా దుర్గం రాకేష్‌గౌడ్, మనిష్‌గౌడ్, కోశాధికారులుగా శ్రీకాంత్‌గౌడ్, సురేష్‌గౌడ్, ఎల్లగౌడ్, కార్యదర్శిగా సాయి కృష్ణగౌడ్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లా డుతూ మండలంలో గౌడకులస్థుల సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తామన్నారు.అనంతరం కార్యవర్గ సభ్యులను గౌడసంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో ఆర్మూర్, వేల్పూర్ మండలాల గౌడ సంఘం అధ్యక్షులు ఉదయ్‌గౌడ్, కిరణ్‌గౌడ్, నిజామాబాద్ యువసేన గౌడ సంఘం సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, నరేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉమ్మెడలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ఉమ్మెడలో సీఎం రిలీఫ్ పండ్ చెక్కును అందజేస్తున్న మంద మహిపాల్

నందిపేట, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉమ్మెడ గ్రామంలో గురువారం బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, మాజీ ఎంపిటీసీ సభ్యులు దూడ వెంకటేష్ అందజేశారు. అనారోగ్యంతో బాధ పడుతున్న బాధితుడు ఎం మురళికి రూ.25వేల చెక్కును ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం పంపిణి చేశారు. సీఎం రిలీఫ్ పండ్ చెక్కుల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్మూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పొద్దుటూరి వినయ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోర్తాడ్ ముత్యం, ఓంకార్, నక్క భోజన్న, ఒడ్డె గంగాధర్, కటికె మురళి, ఎడ్డిగారి నిఖీల్, నవీన్ తధితరులు ఉన్నారు

సిరికొండ: సిరికొండ గ్రామానికి చెందిన సంజీవ్ అనారోగ్యానికి గురైనందున ఆసుపత్రి ఖర్చుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన అరువైవేల చెక్కును కాంగ్రెస్ నాయకులు గురువారం అందజేశారు.నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ భూపతిరెడ్డి ఆదేశానుసారంగా సంజీవ్ ఇంటికెళ్లి చెక్కును అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ బీసి సెల్ మండల ప్రధాన కార్యదర్శి గ్యామ శోభన్ తెలిపారు. కార్యక్రమంలో మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఆసీఫ్,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దిగంబర్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రాము,కాంగ్రెస్ నాయకులు రాజెందర్‌గౌడ్, రాజేశ్వర్,రాజ్‌కుమార్,ప్రేమ్‌కుమార్,అసాద్‌బిన్ అమీర్ తదితరులు పాల్గోన్నారు.

వేల్పూర్: వేల్పూర్ మండలం జాన్కంపేట్ గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పేద, బడుగు బలహీనవర్గాలకు చెందిన వారు అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స అయ్యే ఖర్చులకు సీఎం సహయనిధి ద్వారా నిధులు మంజూరు కావడం పేదకు వరంలాంటిదన్నారు. బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డిల కృషితో సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయన్నారు. నిధులు మంజూరు చేసినందుకు ముత్యాల సునీల్‌కుమార్, అన్వేష్‌రెడ్డిలకు లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగు అనిల్‌గౌడ్, నాయకులు జెమ్స్ గంగారెడ్డి, సోమ నర్సింహరెడ్డి, సౌడ శ్రీనివాస్, కిశోర్‌గౌడ్, వినోద్; తాళ్ళ పద్మరావు, గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో విప్లవోద్యమానికి పునాదులు వేసిన యాదగిరి

సిరికొండ ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లాలో విప్లవోద్యమానికి పునాది వేసిన కామ్రేడ్ యాదగిరిని స్ఫూర్తిగా తీసుకుని బలమైన విప్లవోద్యమాన్ని నిర్మిద్దామని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ కార్యదర్శివర్గసభ్యులు వి.ప్రభాకర్ అన్నారు. సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో గురువారం జరిగిన సీపీఐఎంఎల్ ప్రజాపంథా మాజీ జిల్లా కార్యదర్శి యాదగిరి సంస్మరణ సభలో జిల్లాలో విప్లవోద్యమ నిర్మాణానికి పునాదులు వేసిన మూలస్తంభం లాంటి నాయకుడని ఆయన కొనియాడారు. సిరికొండ మండలంలోనే కాదు భీమ్‌గల్ పాత తాలుకాలోని గ్రామాల్లో పెత్తందారుల దోపిడీకి వ్యతిరేకంగా బలమైన పోరాటాలు నిర్మించిన కమ్యూనిస్టుయోదుడని అన్నారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి కృషిజ చేసిన నాయకుడిని స్మరించుకోవడం అంటే విప్లవ పోరాటాలను నిర్మించడమే యాదగిరి అన్నకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని ప్రభాకర్ అన్నారు. మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు రామకృష్ణ మాట్లాడుతూ యాదగిరి అన్న ఆచారణవాది అని ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు నిలిచిన పోరాట వీరుడన్నారు. కార్యక్రమానికి మాస్‌లైన్ మండల కార్యదర్శి ఆర్.రమేష్ అధ్యక్షత వహించారు కె.రాజేశ్వర్, నడిపి రాములు, లింబాద్రి, డివిజన్ నాయకులు దామోధర్, బాబన్న, రమా, పుష్పలతా, మానస, గంగామణి, రమేష్, కిషోర్, అనిస్, ఎస్ కిషోర్, రాములు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞత తీర్మానం

ముప్కాల్, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, కుల సర్వే 2024 నిర్వహించి తీర్మా ణాన్ని శాసన సభలో ఆమోదించినందుకు గాను సీఎం రేవంత్‌రెడ్డికి కృత జ్ఞతలు తెలుపుతున్న తీర్మాణాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురు వారం తహసీల్దార్ శ్రీధర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ చిట్యాల శ్రీనివాస్, కిషన్‌గౌడ్, జానుస్,, ప్రవీన్‌గౌడ్, నగేష్, రంజిత్, రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల ఏర్పాటుకు సర్వే

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలో అధిక మహిళ సంఘాల ఏర్పాటు కోసం మెప్మా ఆధ్వర్యంలో గురువారం సర్వే నిర్వహించారు. ప్రతీవార్డులో మహిళలు సభ్యత్వం కలిగి ఉండే విధంగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మెప్మా టీఎంసీ ఉదయశ్రీ, సీవో రాజలింగం, ఆర్‌పీలు, తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను గురువారం పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు కోల వెంకటేష్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మీసాల రవిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో అనుసరించాల్సిన వ్యూహాలు, ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టుల భర్తీ, సంస్థాగత పదవుల భర్తీపై చర్చించారు. అలాగే ప్రభుత్వ పనితీరు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వారు పీసీసీ అధ్యక్షునికి తెలియజేశారు.



మెండోరలో రైతులకు అవగాహన కల్పిస్తున్న కమ్యూనిటీ ఫెసిలిటేటర్

రైతులకు తడిపొడి సాగుపై అవగాహన సదస్సు

మెండోర, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): వరి పంటలో తడిపొడి సాగుపై రైతులకు అవగాహన సదస్సు డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలో డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ ఫిసిలిటేటర్ వంశీకృష్ణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వరిలో నీటిని అదుపులో చేసుకొని పద్దతులను వరిలో కలుపు తొలగించిన తర్వాత పొట్ట దశ వచ్చే సమయం వరకు ఎక్కువ నీరు అవసరం ఉందని, కేవలం 45తడులతో తడిపొడి విధానం పాటించి సాగు చేయవచ్చని రైతులకు సూచించారు. ఈ విధానంలో 30సెంటీమీటర్ల ఎడబ్యుడి పైపును 15సెంటి మీటర్ల వరకు రెండు సెంటి మీటర్ల ఎడంలో రంధ్రాలు చేసుకొని జల్లెడ మాదిరి తయారు పద్దతి పాటిస్తే నీటి వృధాను అరికట్టడంతో పాటు వరి పంట నుంచి వెలువడే మిధున్ వాయువు వల్ల కలిగే గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించి, తెలియకుండానే పర్యావరణ కాపాడుకోవడంతో పాటు 15శాతం నుంచి 30శాతం వరకు అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నూత్‌పల్లి శంకర్, రాజు, ఏనుగు శంకర్, నూత్‌పల్లి లింగారెడ్డి, సామ సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పురుషుల బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు జిల్లా క్రీడాకారుడు

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు జిల్లాకు చెందిన క్రీడాకారుడు శశిధర్ ఎంపికై నట్లు జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మానస గణేష్, శ్యామ్‌లు తెలిపారు. ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు కర్నాటక రాష్ట్రం బళ్లారిలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ జట్టు తరఫున శశిధర్ ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపిక కావడం వల్ల జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారుడు

జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారుడు రఘురాం

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు జిల్లాకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు రఘురాం ఎంపికై నట్లు తెలంగాణ రాష్ట్ర నెట్‌బాల్ అధ్యక్ష, కార్యదర్శులు విక్రమ్ ఆదిత్య, ఖాజాఖాన్‌లు తెలిపారు. డెహరాడూన్‌లో జరుగుతున్న 58వ జాతీయ నెట్‌బాల్ క్రీడలకు రఘురాం ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 14 నుంచి ఈ పోటీలు డెహరాడూమ్‌లో ప్రారంభం కానున్నాయి. తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున రఘురాం పాల్గొననున్నారు. రఘురాం ప్రస్తుతం కామారెడ్డి జిల్లా హస్గుల్ ప్రాథమిక పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల తన స్వగ్రామమైన అంక్సాపూర్ గ్రామ ప్రజలు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.



ఇబ్రహీంపూర్ శివారుకు నిజాంసాగర్ నీటిని అందిస్తాం

● ఇరిగేషన్ ఈఈ బలరాం

ఎడపల్లి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపూర్ శివారు చివరి ఆయకట్టు వరకు నిజాంసాగర్ నీటిని అందిస్తామని ఇరిగేషన్ ఈఈ బలరాం అన్నారు. ఎడపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్ శివారుకు నిజాంసాగర్ సాగునీరు అందించే డీ40/3 కెనాల్ పూర్తిగా కబ్జాలకు గురైందని, కాలువ పూడిక ఏర్పడడం ద్వారా నీరు రావడం లేదని, కాలువకు పైభాగాన ఉన్న 6 నం బర్ తండా రైతులు నీరు రానివ్వడం లేదంటూ ఇబ్రహీంపూర్ రైతులు స్థానిక బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి కాలువను పునరుద్ధరించాలని ఆదేశాలు ఇవ్వడంతో గురువారం ఇరిగేషన్ ఈఈ బలరాం స్థానిక రైతులతో కలిసి డీ40/3 కాలువను పూర్తిగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలువకు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందని కాలువను పూడిక తీయడానికి ఎస్టిమేషన్ వేసి పంపుతామని నిధులు రాగానే పనులు జరిగేలా చూసి ఇబ్రహీంపూర్ శివారుకు నిజాంసాగర్ నీటిని అందేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రైతులు నాయిడి పోతన్న, కట్కం చిన్న సాయిలు, కట్కం నడ్పి సాయిలు, కట్కం పెద్ద సాయిలు, కొప్పుల శ్రీనివాస్, కొప్పుల సదానంద్ తదితరులు ఉన్నారు.



నిజాంసాగర్ డీ 40/3 కాలువను పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఈఈ బలరాం

విజయ్ హైస్కూల్‌లో ఘనంగా క్రాఫ్ట్‌మేళా

నిజామాబాద్ అర్బన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ముబారక్ నగర్‌లో గల విజయ్ హైస్కూల్‌లో గురువారం ఫుడ్‌ఫేట్, క్రాఫ్ట్ మేళాను ఘనంగా నిర్వహించారు. ఐడియల్ ఎడ్యుకేషన్ సొసైటీ ట్రెజరర్ లలితాదేవి, మెంబర్లు తారాచౌదరి, విజయలక్ష్మీలు ఫుడ్ ఫేట్, క్రాఫ్ట్ మేళాను ప్రారంభించారు. 6వ తరగతి విద్యార్థులు పాఠ్యాంశాలలోని వివిధ వంటకాలను తయారు చేసి అతిథులకు అందించారు. 7వ తరగతి విద్యార్థులు రూపొందించిన పర్సులు, కీచెన్‌లు, రబ్బర్ బ్యాండ్ లు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల సృజనాత్మ కతను, కళాభిరుచిని ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ప్రభాదేవి, అకాడమి డైరెక్టర్ వసంత, సుజాత, విజేత, నవ్యశ్రీలు పాల్గొన్నారు.



ఫుడ్ ఫెస్టివల్‌ను పరిశీలిస్తున్న లలితాదేవి తదితరులు

వామ్మో వానరాలు

● భిక్కనూరులో హడలెత్తిస్తున్న వానరాలు
● రానున్న ఎన్నికల్లో తనను గెలిపిస్తే కొతుల బెడద తీరుస్తామని ప్రచారాలు
● మండలంలో రోజురోజుకూ పెరుగుతున్న వానర బాధితులు



భిక్కనూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రజలు వానరాలను చూస్తే జంకుతున్నారు. మండలకేంద్రంతో పాటు గా మండలంలోని దాదాపు అన్నిగ్రామాల్లో వానరాలు చేస్తున్న దాడు లు, నష్టాలు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయి. ఇళ్లలోకి చొరబడి వంట సామగ్రి, అన్నం, కవర్లలో దాచిఉంచిన వస్తువులను ఎత్తుకెళ్ల డంతో పాటుగా టీవీ కెబుల్, ఫోన్ వైర్లను, ఇంటిపై గూనపెంకలను ధ్వసం చేయ్యడంతో పాటుగా, ఇంటిపై కప్పిన టార్పాలిన్లను చించి వేస్తున్నాయి. కిరాణ దుకాణాల్లో, హోటళ్లలో అయితే తినుబండా రా లు, ఇతర సామాగ్రిని ఎత్తుకెళ్త దుకాణాల యజమానులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఏ వైపు నుంచి అవి వచ్చి దాడి చేస్తాయో తెలియక ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. వాటిని బెది రించడానికి ఎవరైనా ప్రయత్నిస్తే గుంపులు గుంపులుగా వచ్చి దాడి చేసి తీవ్రంగా గాయపర్చుతున్నాయి. వానరాల బారినుండి తప్పించు కోవడానికి ప్రజలు ఇళ్లకు జాలీ డోర్లు, కిరాణ దుకాణాలకు, హోటళ్లకు ఇనుప జాలీ ఫెన్సింగ్‌ను అమర్చుకుంటున్నారు. మండలకేంద్రంతో పాటుగా మండలంలోని పలు గ్రామాల్లో వానరాల దాడిలో చాలామంది గాయ పడ్డారు. ప్రతీగ్రామంలో వానరాల సంఖ్య రోజురోజుకు విపరీతంగా పెరిగి పోతుందని, వాటి సమస్యను పరిష్కరించాలని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు అధికారుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉంది.

గుంపులుగా దాడులు చేస్తున్న వైనం

ఇటీవల మండలకేంద్రానికి చెందిన మహిళ తన ఇంటిముందు ఉదయం పూట వాకిలీ శుభ్రం చేస్తుండగా వానర గుంపు ఒకసారిగా ఆమెపై దాడికి దిగాయి. దీంతో ఆమె చేతికి తీవ్రగాయమైంది. ఇదే గ్రామంలో ఒక వృద్దుడు ఇంటి పక్కనే ఉన్న ఆలయానికి వెళ్తుండగా మూడు, నాలుగు వానరాలు దాడిచేసి గాయపరిచాయి. మండల కేంద్రంలో రోడ్లపై నడుచుకుంటూ వెళ్లె వారితో పాటుగా వాహనాలపై వెళ్లే వారిపై దాడు చేస్తున్నాయి. ఇలా మండలకేంద్రంతో పాటుగా మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో వానరాలు గుంపులు గుంపులుగా వచ్చి దాడులు చేస్తూ ప్రజలు గాయపర్చుతున్నాయి. చేతిలో కర్రను చూస్తే చాలు వానరం మీదుకు వస్తున్న పరిస్థితి. ఇంటి ఎదుట ఏదైనా ఆరుబెట్టుకోవాలన్నా, ఏదైనా వస్తువులను ఇంటి ముందు పెట్టాలన్నా భయపడాల్సిన పరిస్థితి ఉంది. పెరడులో, రోడ్లపై ఉన్న జామచెట్లు, మామిడి చెట్ల, బొప్పాయితో పాటుగా ఇతర పండ్ల చెట్లు, కూరగాయల చెట్లను ధ్వసం చేసి పండ్లు, కూరగాయలను ఖాళీ చేస్తున్నాయి. రోజురోజు ఈ కోతులు చేస్తున్న బాధలు భరించలేక మండల ప్రజలు తలలు పట్టుకుంటున్నారు.

తనను గెలిపిస్తే కొతుల బెడద తీరుస్తామని ప్రచారాలు

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ కొతుల సమస్య అభ్యర్థులకు ప్రధాన అస్త్రంగా మారనుంది. ఇప్పటికే భిక్కనూరు మండలంలోని పలుగ్రామాల్లో తనను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపిస్తే స్వంత డబ్బులతో కోతుల సమస్యను తీరుస్తానని కొందరు ఆశావాహులు ప్రచారం చేస్తున్నారు. అవసరమైతే బాండ్ పేపర్ రాయడానికి సైతం సిద్ధమని ప్రకటిస్తున్నారు.

మండలంలో పెరుగుతున్న బాధితుల సంఖ్య

భిక్కనూరు మండలంలోని ఆయాగ్రామాల్లో కోతుల దాడిలో గాయపడ్డ బాధితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ముఖ్యంగా జాతీయ రహదారి ఆనుకుని ఉన్న గ్రామాలతో పాటుగా మండలంలోని పెద్దమల్లారెడ్డి, కాచాపూర్ గ్రామాల్లో ఈ సంఖ్య ఎక్కువగా ఉంది. చేతిలో ఏదైనా చిన్న సంచి, కవర్ కనిపిస్తే చాలు ఎక్కడినుంచి వస్తున్నాయో కానీ వచ్చి దాడి చేసి వాటిని లాకుంటున్నాయి, వాటిని బెదిరించిన, పరుగెత్తిన మీదపడి తీవ్రంగా గాయపర్చుతున్నాయి. అధికారులు స్పందించి ఈ కోతుల బెడద తీర్చాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

నలుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

● పాఠశాలకు ఆలస్యంగా వచ్చినందుకు నోటీసులు ఇచ్చిన డీఈవో అశోక్



వినాయక్‌నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో రిజిష్టర్‌లను పరిశీలిస్తున్న డీఈవో అశోక్

నిజామాబాద్ అర్బన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): నగరంలోని వినాయక్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులకు ఆలస్యంగా హాజరైన నలుగురు ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ షోకాజ్ నోటీసులు ఇచ్చారు. తనిఖీలలో భాగంగా డీఈవో గురువారం జియూపీఎస్ వినాయక్‌నగర్ పాఠశాలను తనిఖీ చేయగా నలుగురు ఉపాధ్యాయులు సమయానికి రాకపోవడంతో ఆయన షోకాజ్ నోటీసులు ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల సమయానికి ఉపాధ్యాయు లు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన సూచించారు. పాఠశాలలో పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయురాళ్లు పద్మావతి, విజయశాంతి, కరుణ శ్రీ, ఎస్ఏ హిందీ ఉపాధ్యాయురాలు బొడ్డు భారతిలకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా డీఈవో పాఠశాల రిజిస్టార్‌లను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. పాఠశాల ల పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అభంగపట్నంలో టెన్త్ విద్యార్థులకు క్విజ్ పోటీలు

నవీపేట: మండలంలోని అభంగపట్నం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం టెన్త్ విద్యార్థులకు మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. అన్ని సబ్జెక్టులకు సంబంధించి ప్రశ్నలతో కూడిన క్విజ్ పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. ఈ పోటీలలో నవీపేట జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల ప్రథమ బహుమతి, జడ్పీహెచ్ఎస్ బినోల ద్వితీయ బహుమతి, నవీపేట మోడల్ పాఠశాల విద్యార్థులు తృతీయ బహుమతి సాధించారు. ఈ కార్యక్రమంలో డీఈవో అశోక్, ఎంఈవో సక్కి అశోక్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు భూమయ్య, మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



అభంగపట్నం జడ్పీహెచ్ఎస్‌లో క్విజ్ పోటీల్లో పాల్గొన్న డీఈవో

గ్రామాలను సందర్శించిన ట్రైనీ అధికారులు

మోర్తాడ్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలం లోని దొన్కల్, సుంకెట్ గ్రామాలను గత నాలుగు రోజులుగా ఇంజనీరింగ్ సర్వీస్ ఉద్యోగులు గ్రామాలను సందర్శించారు. వృత్తిపరమైన శిక్షణలో భాగంగా గ్రామాల్లోని ప్రజల అవసరాలను, ప్రజల జీనవ విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామాల్లో రైతుల పండిస్తున్న పంటల వివరాలను, పంటలు పండించేందుకు సాగునీటి సౌకర్యాలను అడిగితెలుసుకున్నారు. గ్రామాల్లోని గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో వార్డులలో తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చివరి రోజు గురువారం ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించారు. అందులో భాగంగా పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి పోలీసులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్.కృష్ణ ఎంపీడీవో తిరుమల, డిప్యూటీ తహసీల్దార్ సుజాత, ఎస్సై విక్రం, మండల వ్యవసాయాధికారి అనిష్, ఎంపీడీవో శ్రీధర్, ఎంఆర్ఐ రంజిత్ కుమార్, ఎఎస్‌వో మోహన్, మండల సర్వేయర్ నగేష్, తదితరులు పాల్గొన్నారు.



మోర్తాడ్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ట్రైనీ అధికారులు

జన్నేపల్లి శివాలయ ఆధునికీకరణకు చర్యలు

● ఆలయాన్ని సందర్శించిన తొగుట-రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి, మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు





జన్నేపల్లి శివాలయాన్ని సందర్శించిన మాధవానంద సరస్వతి స్వామి, మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు

నవీపేట, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జన్నేపల్లిలోని చారిత్రక శివాలయాన్ని గురువారం ఉమ్మడి మెదక్ జిల్లా తొగుట-రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి, మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావులు సందర్శించారు. గ్రామంలో ఉన్న అతి పురాతన శివాలయం పూర్వపు రోజుల్లో వచ్చిన భూకంపానికి ఆలయం ఒకవైపు వంగిపోయింది. వంగిపోయిన ఆలయాన్ని సరిచేసి ఆధునీకరించడానికి మాధవానంద సరస్వతీ స్వామి ఆలయాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు మాట్లాడుతూ ఈ నెల 14న రాత్రి మాధవానంద సరస్వతి స్వామి స్థానిక శివాలయంలో నిద్ర చేస్తారని, 15వ తేదీ ఉదయం ఆలయ ప్రాంగణంలో గ్రామస్థులతో చర్చించి ఆలయ అభివృద్ధికి స్వామిజీ పలు సూచనలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా జన్నేపల్లిలోని మైనంపల్లి గెస్ట్‌హౌస్‌లో ఉన్న మైసమ్మ ఆలయాన్ని శ్రీ మాధవానంద సరస్వతి స్వామి సందర్శించి పూజలు నిర్వహించారు. నాలుగేళ్ల క్రితం మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు స్థానిక శివాలయంలో రూ2కోట్ల సొంత ఖర్చుతో ఆలయంలో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంజీవ రావు, తెడ్డు పోశెట్టి, వీరేందర్ రావు, చామంతి రాజు, గ్రామ పురోహితులు శశాంక్ జోషి పాల్గొన్నారు.

రూ.12 కోట్ల గంజాయి, నిషేధిత మత్తుమందు కాల్చివేత

ఆర్మూర్‌రూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్, బోధన్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 154 కేసుల్లో పట్టుబడిన సుమారు రూ.12 కోట్ల విలువ చేసే గంజాయి, మత్తు పదార్థాలను గురువారం దహనం చేశారు. నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, డిస్పోజల్ అధికారిగా ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో జక్రాన్‌పల్లిలోని మెడికేర్‌లో గంజాయి, మత్తుపదార్థాలను కాల్చి వేశారు. ఈ సందర్భంగా సుమారు 1700 కేజీల గంజాయి, 64కిలోల అల్ప్రోజోలం, 72కిలోల డైజోఫాం గంజాయి మొక్కలను కాల్చివేశారు. గంజాయి, మత్తు మందులను దహనం చేసిన జిల్లా ఎక్సైజ్ అధి కారులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి అభినందించారు.



గంజాయి, మత్తుపదార్థాలను దహనం చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

బాన్సువాడ నుంచి శ్రీశైలంకు మహా పాదయాత్రగా బయలుదేరిన శివస్వాములు



బాన్సువాడ నుంచి శ్రీశైలంకు బయలుదేరి వెళుతున్న శివస్వాములు

బాన్సువాడ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సంగమేశ్వర ఆలయం నుంచి శ్రీశైలంకు శివ స్వాములు గురువారం పాదయాత్రగా 35 మంది బయలుదేరి వెళ్లారు. పట్టణంలోని ప్రధాన రహదారి వెంట మంగళ హారతులతో మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గురుస్వామి సుభాష్ మాట్లాడుతూ 410 కిలో మీటర్లు పాదయాత్రగా బయలుదేరి వెళుతున్నట్లు తెలిపారు. బయలుదేరి వెళ్లిన వారిలో ఆనంద్ కుమార్, హన్మాండ్లు, సుధీర్, సంగ మేశ్వర్ తదితరులు ఉన్నారు.

ప్రతీఒక్కరు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి

●హంపీ పీఠాధిపతి జగద్గురు విద్యారణ్య భారతిస్వామి



అమీనాపూర్ దత్తాశ్రమానికి హాజరైన విద్యారణ్య భారతిస్వామికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

వేల్పూర్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రతీఒక్కరు భక్తిభావాన్ని పెంపొందిం చుకోవాలని హంపీ పీఠాధిపతి జగద్గురు విద్యరణ్యభారతిస్వామి అన్నారు. గురువారం మండలంలోని అమీనాపూర్ గ్రామంలోని అనఘా దత్తాత్రేయ శత చండీయాగం, యజ్ఞంలో రెండవ రోజు ఆశ్రమంలో హంపీపీఠాధిపతి విద్యారణ్య భారతిస్వామి చేతుల మీదుగా దత్తాత్రేయ విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానత భారత సంస్కృతి, సాంప్రదాయలను కాపాడుతూ సన్మార్గంలో నడవాలన్నారు. ప్రతీ రోజు భగవంతున్ని హారదించడం అలవాటు చేసుకోవాలన్నారు. భక్తి భావన కలిగి ఉన్నప్పుడే ప్రతీ ఒక్కరికి మనశ్శాంతి, ప్రశాంతత ఉంటుందన్నారు. ఉదయం మహా గణపతిపూజ, స్వస్తి పుణ్యాహచనం, దేవత మూర్తి, మంత్ర హవనం, చండిహవనం, అంగ సంభార హోమం, శాంతి పౌష్టిక హోమం, సాయంత్రం స్థాపిత దేవత హోమం, లక్ష్మీనారాయణ హోమం, రుద్ర హవనం, చతుర్వేద సేవ, రాజోపచారాలు, హారతి, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు అవధాని సుధీర్‌శర్మ, వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు గోపిస్వామి, అనాఘా దత్తశ్రమ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ


ధర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

ధర్పల్లి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోగల ధర్పల్లి ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రిని డీఎంహెచ్‌వో డాక్టర్ రాజశ్రీ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ప్రసవాల అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. వ్యాక్సిన్ గది, ఐపీ, ఓపీ, డెలివరీ రిజిస్ట్రేషన్లను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా 24గంటలు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. ఆసుపత్రి నిర్వహణపై తగు సూచనలు చేశారు. ఆమె వెంట మండల వైద్యాధికారి మౌనిక, నర్సింగ్ ఆఫీసర్స్, వైద్య సిబ్బంది ఉన్నారు.

వేసవిలో నీటిని పొదుపుగా వాడుకోవాలి

● మిషన్ భగీరథ డీఈఈ గంగారాం


రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ ఇంజనీర్ గంగారాం

నందిపేట,జనవరి 6 (ఆంధ్రజ్యోతి): వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు మిషన్ భగీరథ నీటిని పొదుపుగా వాడుకోవాలని డిప్యూటీ ఇంజనీర్ గంగారాం కోరారు. గురువారం నందిపేట మండలంలోని వన్నెల్(కె) గ్రామ పంచాయతీ కార్యాలయంలో నల్లాల రికార్డులను పరి శీలించారు.మిషన్ భగీరథ సిబ్బంది, పంచాయతీ సిబ్బందికి సూచనలు,సలహాలు చేశారు. ఈ సందర్భంగా డీఈ గంగారాం మాట్లాడుతూ ఇప్పటి వరకు గ్రామాల్లో ఎక్కడ త్రాగు నీటి కొరత లేదన్నారు. ఎప్పటి కప్పుడు ట్యాంకులు శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలని సిబ్బందిని ఆదే శించారు.నూతనంగా ఇళ్లు నిర్మించిన వారికి నూతన కనెక్షన్లు ఇస్తున్నా రని, మరమ్మతులు కొనసాగుతున్నాయని డీఈ పేర్కొన్నారు. అనుమ తులు లేకుండా రోడ్లకు ఇరువైపులా కాల్వలు తవ్వడం, రోడ్డుకు అడ్డంగా తవ్వడం చేసి మిషన్ భగీరథ పైపులు ధ్వంసం చేసి నీటిని రాకుండా అడ్డుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ ఇంజనీర్ గంగారాం హెచ్చరించారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అఖి లేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

విజయ డెయిరీలో పాల నాణ్యతపై టెస్టులు


పాల నాణ్యతను పరిశీలిస్తున్న అధికారులు

మోపాల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి):మండలం పరిధిలోని విజయ డెయిరీలో వినియోగదారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో గురువారం నాణ్యతపై తనిఖీలు చేపట్టారు. జిల్లాలో ప్రతీరోజు 50వేల లీటర్ల పాలు అమ్ముతుంటే అందులో 42వేల లీటర్లు ప్రైవేటు డెయిరీ నుంచే వస్తున్నాయని వారు తెలిపారు.6వేల లీటర్లు మాత్రమే విజయ డైరీ నుంచి అమ్మకం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, అనీల్, ప్రవీణ్, వెంకటనర్సింహా, రామనాథం, అధికారులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గంలో జిల్లా నేతలకు చోటు

నిజామాబాద్ అర్బన్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి):భద్రాచలంలో జరిగిన పీడీఎస్‌యూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గాన్ని ఎ న్నుకున్నారు. జనరల్ కౌన్సిల్‌లో నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎం. నరేందర్‌ను రాష్ట్రఉపాధ్యక్షునిగా,కర్కగణేష్‌ను రాష్ట్ర సహాయ కార్య దర్శి గా, రాష్ట్రకమిటీ సభ్యులుగాఅమూర్,అనీల్ ఎన్నికయ్యారు. ఈ సమా వేశంలో కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధా నాలను చర్చించినట్లు రాష్ట్ర నాయకులు తెలిపారు. విద్యా కాశా యీక రణకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని రాష్ట్ర నాయకత్వం పిలు పుని చ్చింది. రాష్ట్ర కార్యవర్గంలో చోటు దక్కడంపై నేతలు సంతోషం వ్యక్తం చేశారు.

ఒకరికి జీవిత ఖైదు

● 13 మందికి జీవిత ఖైదు నుంచి విముక్తి

● దోషుల అప్పీలుతో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తీర్పు

నిజామాబాద్ లీగల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి):జిల్లాలో సంచలనం సృష్టించిన ఇందల్వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారి గంగయ్య హత్యకేసు, ఇతర ఫారెస్టు సిబ్బందిపై హత్యాయత్నం కేసులలో నల్లవెల్లి గ్రామానికి చెందిన వడ్డే భాస్కర్, తదితరులపై నేరనిర్ధారణ చేస్తూ నిజామాబాద్ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక కోర్టు 25 సెప్టెంబర్ 2017న మొత్తం 37 మంది ముద్దాయిలలో 14మందికి జీవిత కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. నాటి ధర్పల్లి మండల భూ వివాదంలో 14 సెప్టెంబర్ 2013న అక్కడికి వెళ్లిన ఫారెస్ట్ రేంజ్ అధికారి గంగయ్యను హత్యకేసి ఇతర సిబ్బందిపై హత్యాయత్నం చేసిన కేసులో విచారణ చేసి 14మందికి జీవితఖైదు విధించిన విషయం తెలిసిందే. ప్రధాన ముద్దాయి వడ్డే భాస్కర్‌పై దోష నిర్ధారణ అయినా మరో 13మందికి రాష్ట్ర హైకోర్టులో అప్పీలు దాఖలు చేశారు. ఈ కేసులో గురువారం తీర్పువెలువర్చగా దోషిగా తేలిన వడ్డే భాస్కర్‌ను జీవిత కారాగారశిక్ష ఖరారుచేస్తూ, మరో 13మందిని నిర్దోషులుగా విడుదల చేస్తూ అప్పీలును పరిష్కరించింది.

కొండూర్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం

మోపాల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి):నిజామాబాద్ రూరల్ మండలంలోని కొండూర్ గ్రామంలో ఎన్‌వైకే, వాయుపుత్ర యువజన సంఘం, సన్‌రైజ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అశోక్, యూత్ వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.



ఆరోగ్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి


మాట్లాడుతున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

ఆర్మూర్‌రూరల్,ఫిబ్రవరి6(ఆంధ్రజ్యోతి):రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని బోధన్‌ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆలూర్ మండల కేంద్రంలో గురువారం ముఖ్య నాయ కులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసిన విధానాన్ని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యమత్యంగా ఉండి పార్టీ నిర్దేశించిన నాయకులను, అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ వినయ్‌రెడ్డి,ఉర్దూఅకాడమి చైర్మన్ తాహెర్‌బిన్‌హందాన్,గ్రంథాలయసంస్థ చైర్మన్ రాజారెడ్డి, మాజీచైర్మన్ మార చంద్ర మోహన్, రాష్ట్ర నాయకుడు ఏబీ.చిన్నా, నిజాంసాగర్ ప్రాజెక్టు మాజీచైర్మన్ యాల్ల సాయిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విజయ్, మహిపాల్, భూమేష్‌రెడ్డి, చిన్నారెడ్డి, ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి బాబాగౌడ్, వైస్‌చైర్మన్ ఇట్టెం జీవన్, రవిప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకోవాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కష్టపడి పని చేసే కార్యకర్తలకు పార్టీలో గుర్తింపు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక అభివృద్ధిపనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూఅకాడమీ చైర్మన్‌తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతిరెడ్డి రాజిరెడ్డి, పలువురు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం స్టేషన్ ఏరియాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు మూసా ఇంటికి సుదర్శన్‌రెడ్డివెళ్లగా ఆయనను సన్మానించారు.

సీఎం, కిషన్‌రెడ్డిల దిష్టిబొమ్మల దహనం


సీఎం, కేంద్ర మంత్రి దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న నాయకులు

నిజామాబాద్ అర్బన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి):అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వర్గీకరణ బిల్లును వ్యతిరేకిస్తూ మాలమహానాడు ఆధ్వర్యంలో గురువారం నగరంలోని ధర్నాచౌక్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా రాస్తారోకో నిర్వహించారు. 2024 సర్వే ప్రకారం కాకుండా 2011 జనాభా ప్రకారం వర్గీకరణ చేయడం సమంజసం కాదని ఈ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. వర్గీకరణ బిల్లు వల్ల మాలలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం వర్గీకరణ విషయంలో వెనక్కి తగ్గాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు ఎడ్ల నాగరాజు, ప్రదీప్, అలుక కిషన్, ఎల్లయ్య, వినయ్, నీలగిరిరాజు, తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి: తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించడం పై మాల మహానాడు నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కోటగిరి మండల కేంద్రంలో గురువారం అంబేడ్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణకు మద్దతు తెలిపిన మాలలకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీలకు కేటాయించిన 15 శాతం రిజర్వేషన్‌ను 25 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు మీర్జాపూర్ సాయన్న, సాయిలు, గంగారాం, నగేష్, సతీష్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ వల్ల గోసంగి కులానికి తీవ్ర అన్యాయం'

సిరికొండ ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) ఎస్సీ వర్గీకరణను వల్ల తమ గోసంగి కులానికి తీరని అన్యాయం జరుగుతుందని గోసంగి కుల రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల సాయిచరణ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సంఘ సభ్యులతో కలిసి నిరసన వ్యక్తం చేసిన అనంతరం సాయిచరణ్ మాట్లాడుతూ.. మాల,మాదిగ,కులాల తర్వాత అత్యధిక జనాభా కలిగిన గోసంగి కులానికి చెందిన జనాభాను కేవలం 23351 జనాభ ఉన్నట్లు ప్రభుత్వం చూపించడం చాలా బాధాకరమని అన్నారు. ప్రభుత్వం 2011 జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకున్నప్పుడు 2024లో కులగణను ఎందుకు చేసినట్లు అని సాయిచరణ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.బీసీలకు కొత్త లెక్కలను, ఎస్సీలను పాత జనాభాను ఎందుకు పరిగణలోకి తీసుకున్నారని ఆయన నిలదీశారు. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్‌కు అన్ని ఉపకులాలు, మాల,మాదిగలతో సంబంధం లేకుండా ప్రత్యేక విభాగంలో ఉంచామని కోరిన పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ తాము కోరిన దానికి భిన్నంగా వ్యవహరించింది ఎవరి ప్రయోజనాల కోసమని ప్రశ్నించారు. ఉపకులాల వారు ఆర్థికంగా, విద్యపరంగా, రాజకీ యంగా ఎదిగిన,మాల.మాదిగ కులాలతో పోటీపడలేమని ఆయనగుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా గోసంగి సంఘం ఉపాధ్యక్షుడు బెక్కం బాలయ్య, కోశాధికారి ధర్మపురి , సభ్యులు గంగన్న,రమేష్, బాలక్రిష్ణ, నరేందర్, మహేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న గోసంగి కుల సంఘు సభ్యులు

గిరిరాజ్ కళాశాలను పరిశీలించిన న్యాక్ బృందం


గిరిరాజ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్టాళ్లు

నిజామాబాద్‌అర్బన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి):నగరంలోని ప్రభుత్వ గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో గురువారం న్యాక్ బృందం పర్యటించింది. ఐదేళ్లకు ఒకసారి నిర్వహించే పర్యటనలో భాగంగా న్యాక్ బృందం నాల్గవ సారి కళాశాలను పరిశీలించారు. గిరిరాజ్ కళాశాల ప్రస్తుతం న్యాక్ బి గ్రేడ్ రేటింగ్‌లో ఉండగా ఏ గ్రేడ్ కొరకు దరఖాస్తు చేయగా న్యాక్ బృందం కళాశాలను పరిశీలించింది. గురు, శుక్రవారాలలో కళాశా లల్లో న్యాక్ బృందం పరిశీలన చేయనుంది. న్యాక్ బృందం పరిశీలిం చేందుకు గాను కళాశాలకు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ కళాశాలలో స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, క్రీడలు, చరిత్ర, తదితర విభాగాలకు సంబంధించిన వివరాలు, సాధించిన విజయాలను వివరిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఏగ్రేడ్ రేటింగ్ కొరకు ప్రయత్నిస్తున్న గిరిరాజ్ కళాశాలను న్యాక్ బృందం క్షుణ్ణంగా పరిశీలిం చింది. కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులను పలు వివరాలు అడిగినట్లు తెలుస్తుంది.న్యాక్‌బృందంలో చైర్‌పర్సన్ రాకేష్‌కుమార్ గుప్త, సభ్యులు హరిచంద్ర రమణే, అనిరుధ్ భార్గవన్‌లు ఉన్నారు. కళాశాల వివరాలను ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి ఇతర అధ్యాపకులు న్యాక్ బృందానికి వివరించారు.

'ఎస్సీ వర్గీకరణకు బీఆర్‌ఎస్ మద్దతు తెలపకపోవడం దురదృష్టకరం'

ఇందల్వాయి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణకు బీఆర్‌ఎస్ పార్టీ మద్దతు తెలపకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందన్న అక్కసుతో అసెంబ్లీలో వాకౌట్ చేయడం దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూర్ నవీన్‌గౌడ్ అన్నారు. దళితులకు రాబోయే కాలంలో సామాజికంగా, రాజకీయంగా ఏం చేస్తే బాగుంటుందో కేటీఆర్ ఆలోచిస్తారని అనుకున్నామని ఇలా అసెంబ్లీ నుంచి పారిపోతాడని అనుకోలేదన్నారు. పేద ప్రజలు బాగు పడటం ఇష్టంలేకనే శాసన సభను బీఆర్‌ఎస్ ప్రభుత్వం బహిష్కరించిందన్నారు. వర్గీకరణతో పాటు బీసీ కుల గణనపై చర్చ జరుగుతుంటే కేసీఆర్ రాకపోవడం దురదృష్టకర మన్నారు. కేసీఆర్ గతంలో దళిత ముఖ్యమంత్రి చేస్తానని, బీసీలకు బీసీబంధు ఇస్తానని చెప్పి మోసం చేశారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. బీసీలకు ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయని బీఆర్‌ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.

బాధితులకు సెల్‌ఫోన్ల అప్పగింత

ఖిల్లా, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): వివిధ కారణాలతో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను గుర్తించి వాటిని బాధితులకు అందించినట్లు నాల్గవ టౌన్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లపై ఫిర్యాదులు తీసుకొని విచారణ జరుపుతూ వాటిని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. రికవరీ చేసిన ఫోన్‌లను గురువారం ఆయన చాం బర్‌లో ఏడుగురు బాధితులకు ఫోన్‌లు అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

● రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని శ్రీనగర్ వద్ద ఘటన

ఖిల్లా,ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి):రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని శ్రీనగర్ వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి చెందారు. బోధన్ వైపు నుంచి వస్తున్న ఆటోను ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టగా ఫర్హాన్(25), ఇంతియాజ్(24)లకు బలమైన గాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందారు. సౌత్ రూరల్ ఇన్స్‌పెక్టర్ సురేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మాక్లూర్ మండల కేంద్రానికి చెందిన ఫర్హాన్ వెల్డింగ్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆయన మిత్రుడు ఇంతియాజ్ ఎటువంటి పని చేయకుండా వెల్డింగ్ షాపు వద్దనే ఉండేవాడు. ఫర్హాన్ పెద్దనాన్న కుమారుడికి చెందిన ఆటోను తీసుకుని అద్దెపై వారికి తెలిసిన వారిని బోధన్ పట్టణంలో వదిలి తిరిగి ఆటోతో వస్తుండగా మృత్యువు రూపంలో వచ్చిన లారీ వీరు ప్రయాణిస్తున్న ఆటోను ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఫర్హాన్ అక్కడికక్కడే మృతి చెందగా చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మార్గమధ్యలో ఇంతియాజ్ మృతి చెందినట్లు ఇన్స్‌పెక్టర్ తెలిపారు. ఫర్హాన్‌కు గత ఏడాది క్రితం వివాహం జరిగింది. ఆయనకు ఒక సంతానం ఉంది. ప్రమాదం జరిగిన సమాచారం అందుకున్న రూరల్‌ఇన్స్‌పెక్టర్, ఎస్ఐ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్‌పెక్టర్ తెలిపారు.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా డాక్టర్ ధరావత్ నాగరాజు నియామకం



డిచ్‌పల్లి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి):తెలంగాణ యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా డాక్టర్ ధరావత్ నాగరాజును నియమిస్తూ వీసీ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు నియామక ఉత్తర్వులను అందించారు.ఈసందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియామక ఉత్తర్వులు అందించిన వీసీ, రిజిస్ట్రార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

ప్రయోగ పరీక్ష కేంద్రాల తనిఖీ

నిజామాబాద్ అర్బన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కొనసాగుతున్న ఇంటర్ రెగ్యూలర్, వొకేషనల్ ప్రయోగ పరీక్షల కేంద్రాలను గురువారం డీఐఈవో రవికుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, మైనార్టీ, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, వాణి వొకేషనల్, సత్య వొకేషనల్ కళాశాలలను ఆయన తనిఖీ చేసి ప్రయోగ పరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. నిబంధనల మేరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలని బాగా చదివే విద్యార్థులకు అన్యాయం జరగవద్దని ఆయన ఆదేశించారు.

బయోటెక్నాలజీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా ఐలేని మహేందర్ నియామకం

డిచ్‌పల్లి,ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి):తెలంగాణ విశ్వ విద్యాలయం బయోటెక్నాలజీ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా డాక్టర్ ఐలేని మహేందర్‌ని నియమిస్తూ వీసీ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు నియామక ఉత్తర్వులు అందించారు.ప్రస్తుతం చీఫ్‌వార్డెన్‌గా బాధ్యతలు నిర్వహి స్తున్న మహేందర్ గతంలో సారంగపూర్ బీఎడ్ కళా శాల ప్రిన్సిపల్‌గా,అడిషనల్ కంట్రోల్‌ఆఫ్‌ఎగ్జామినర్‌గా, యూజీసీ కోఆర్డినేటర్‌గా,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంఆఫీసర్ గా విధులు నిర్వహించి ఉన్నతాధికారుల మన్ననలను పొందారు.

రూరల్ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

ఇందల్వాయి,ఫిబ్రవరి6 (ఆంధ్రజ్యోతి):రూరల్‌లోని అన్ని మండలాలు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి కృషితో అన్ని మండలాలు అభివృద్ధి దిశలో పయనిస్తున్నాయని డీసీసీ డెలిగేట్ తలారి సుధాకర్ అన్నారు.జిల్లాలోని ఒక్కరూరల్ మండలానికే రూ.21 కోట్ల 92లక్షల 82వేలు మంజూరు చేసిన ఘనత రూరల్ ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజా ర్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

ఆహార కల్తీపై అప్రమత్తంగా ఉండాలి

మోపాల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి):ఆహార కల్తీపై ప్రతీ ఒక్కరు అవగాహనతో పాటు అప్రమత్తంగా ఉండాలని వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి అన్నారు. గురువారం మండలంలోని కులాస్‌పూర్‌అంగన్‌వాడి కేంద్రంలో ఏర్పాటు చేసినఅవగాహన సదస్సులోఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తు తం కల్తీ తీవ్రంగా పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉప్పుపప్పువంటనూనెలు సైతం అన్నీ ప్లాస్టిక్ సం చులోనే అమ్మకాలు జరుగుతున్నాయని ఇది ఆరోగ్యానికి హానికరం అన్నారు.ఈ కార్యక్రమంలో వినియోగదారుల మండలి డివిజన్ అధ్యక్షుడు అనీల్, ఉపాధ్యక్షుడు రామనాథం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జాకీర్ బేగం, అంగన్‌వాడి టీచర్ రచిత పాల్గొన్నారు.

ఒకరికి ఏడు సంవత్సరాల జైలు

నిజామాబాద్‌లీగల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): కత్తితో ఒకరిని హత్య చేసినా వ్యక్తికి 7 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ డిస్ట్రిక్ ప్రిన్సిపాల్ సెషన్స్ న్యాయాధికారి సునీత కుంచాల గురువారం నాడు తీర్పు చెప్పారు. లైజనింగ్ ఆఫీసర్ శ్యాంకుమార్ తెలిపిన వివరాల ప్రకారం నగరానికి చెందినా మహమ్మద్ వసీముద్దీన్ 2016లో ఓపూల వ్యాపారి వద్ద పని చేస్తానని అడ్వాన్స్‌గా రూ.35000 అప్పుగా తీసుకొని అది చెల్లించే తరుణంలో ముద్దాయి మహమ్మద్ వసీముద్దీన్ తన మిత్రుడు అయినా సమీయు ద్దీన్‌కి డబ్బులు ఇచ్చి పూల వ్యాపారికి ఇవ్వమనగా తాను రూ.1000 స్వంతానికి తీసుకొని ఇచ్చినందుకు తనతో గోడవ పెట్టుకుని ముద్దాయి తన వద్ద నున్న చాకుతో సమీయుద్దీన్‌ని తన వద్ద ఉన్నచాకుతో సమీయుద్దీన్ పోడిచి చంపడంతో 3వ టౌన్‌లో కేసు నమోదు చేసుకోగా పూర్తి ఆధారా లతో కోర్టులో దాఖలు చేయగా పోలీసువారి తరుపున పీపీ రాజశేఖర్‌రెడ్డి వాదించగా,విచారణ అనంతరం సెషన్స్ న్యాయాధికారి సునీత కుంచాల 7సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ అదనంగా రూ.2,000 జరిమాన కట్టని యెడల మరో 6 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.180	రూ.250	రూ. 270
వెన్‌కాబ్(కిలో)	రూ.190	రూ.260	రూ. 280



బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.86,800	రూ.80,000	రూ.995

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్ర్కీన్-1 : సంక్రాంతికి వస్తున్నాం (10.30, 1.30, 4.30, 7.30, 10.30)
స్ర్కీన్-2 : పట్టుదల (10.05, 1.15, 4.25, 7.35, 10.45)
స్ర్కీన్-3 : స్కై ఫోర్స్ (హిందీ) (10.15)
: డాకూ మహారాజ్ (1.00, 7.20)
: దేవ (హిందీ) (4.05, 10.25)
స్ర్కీన్-4 : దేవ (హిందీ) (10.00, 7.10)
: స్కై ఫోర్స్ (హిందీ) (1.15, 10.25)
: మద గజ రాజ (4.00)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్
స్ర్కీన్-1: తండేల్ (11.00, 1.45, 4.40, 7.35, 10.30)
స్ర్కీన్-2 : సంక్రాంతికి వస్తున్నాం (1.30, 7.30)
స్ర్కీన్-3 : పట్టుదల (11.00, 1.40, 4.30, 7.20, 10.10)

దేవి : పట్టుదల (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : బాడాస్ రవికుమార్ (హిందీ) (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : సంక్రాంతికి వస్తున్నాం (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహాల్ : తండేల్ (11.30, 2.30, 6.30, 9.30)

- నిజామాబాద్ అర్బన్